సైబర్ నేరగాళ్లపై అప్రమత్తంగా ఉండాలి

మాట్లాడుతున్న డీఎస్పీ గిరికుమార్

కల్వకుర్తి రూరల్, మార్చి 5: సైబర్ నేరాలపై విద్యార్థినులు, యువతులు జాగ్రత్తలు పాటించాలని సైబర్ క్రైం డీఎస్పీ గిరికుమార్ అన్నారు. బుధవారం పట్టణంలో గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థినులు, యువతులు అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ అకౌంట్, ఓటీపీ, ఆధార్‌కార్డు తదితర వివరాలు అడిగితే చెపొద్దన్నారు. సెల్ ఫోన్‌లో వచ్చే అప్లికెషన్లు యాప్స్‌ని ఓపెన్ చేసి మోసపోవద్దన్నారు. సైబర్ నేరగాళ్లపై అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై మాదవరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

సమావేశంలో మాట్లాడుతున్న దేశ్యానాయక్

ఉప్పునుంతల, మార్చి 5: ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీపీఎం జిల్లా కార్యదర్శి దేశ్యానాయక్ డిమాండ్‌చేశారు. బుధవారం మండలంలోని మండల కమిటీ ప్రత్యేక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర బడ్జెట్‌లో ఆరు గ్యారంటీలకు పెద్ద మొత్తంలో బడ్జెట్ కేటాయించి అమలు చేయాలన్నారు. గ్రామాల్లో స్థానిక సమస్యలపై ఈ నెల 30వరకు సర్వేలు నిర్వహించి ప్రజా సమస్యలపై మండల కార్యాలయాల వద్ద ఆందోళన, ధర్నా చేపడతామన్నారు. నాయకులు నాగరాజు, హుస్సేన్, శ్రీరాములు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చాలి..

చారకొండ, మార్చి 5: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని సీపీఐ జిల్లా నేత శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. కాం గ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. రైతు రుణ మాఫీ రూ. 2 లక్షల వరకు మాఫీ చేస్తామని ఆర్భాటంగా ప్రచారం చేసి తీర చూస్తే అరకొరగా చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. రైతు భరోసా కింద ఎకరాకు ఏడాదికి రూ.15వేలు అందిస్తామని ప్రకటించి రూ.12వేలు మాత్రమే అందిస్తున్నారని చెప్పారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి నేటివరకు పూర్తిస్థాయిలో అమలు చేయకుండా చేస్తున్నారని చెప్పారు. ప్రజావ్యతిరేక విధానాలపై సీపీఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేసేందుకు సిద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అశోక్ గౌడ్, నాయకులు మద్దినారాయణరెడ్డి, బాలయ్య, మొగిళ్ల శ్రీను, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలి

మాట్లాడుతున్న కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి

కల్వకుర్తి రూరల్, మార్చి 5: కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్లలో ప్రకటించిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరుశురాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు.. చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయకుండా సీఎం రేవంత్‌రెడ్డి మౌనంగా ఉండడం సరికాదని, ఇచ్చిన హామిని అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన అంబేద్కర్ అభయ హస్తంకు సంబంధించి మార్గదర్శకాలు, విధివిధానాలను వెంటనే విడుదల చేయాలన్నారు. దళితబంధు స్థానంలో అంబేద్కర్ అభయ హస్తం రూ.12లక్షలు చొప్పున ఇస్తామని చెప్పిన హామి ఏమైందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎస్సీ కార్పొరేషన్‌కు నిధులు మంజూరు చేసి వాటి ద్వారా దళితులకు రుణాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి దోహదపడాలన్నారు. మార్చి 8అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సెమినార్లు నిర్వహించి దళిత మహిళలకు వారి హక్కులు వాటి స్వాలంబనపై అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు అశోక్, చంద్రయ్య, డేవిడ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి..

పెద్దకొత్తపల్లి, మార్చి 5: గ్రామాల్లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడి చేస్తున్నట్లు కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు బాలస్వామి బుధవారం విలేకరులతో తెలిపారు. పారిశుధ్య పని చేసే కార్మికుల ను ప్రభుత్వం వేతనాలు ఇవ్వ కుండా పస్తులు పెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీడీవో కార్యాలయ ముట్టడిలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

మొక్కజొన్న పంట పరిశీలన

ఎండిన మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

బిజినేపల్లి, మార్చి 5: మండలంలోని ఖానాపూర్‌లో బుధవారం పాలెం కేవీకే శాస్త్రవేత్తలు మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఈ మేరకు.. వారు మాట్లాడుతూ మొక్కజొన్న పంటలు ప్రస్తుతం పంట కంకి ఏర్పడే దశలో ఉన్నదని, వాతావరణ పరిస్థితులను బట్టి పూత అనంతరం వచ్చే ఎండుతెగులును గమనించినట్లు తెలిపారు. ముఖ్యంగా పొలంలో నీరు ఎక్కువగా పారించడంతో వ్యాప్తి చెందుతుందన్నారు. ఈ తెగులు సోకిన మొక్కలను ఏరిపారేస్తే నివారించొచ్చన్నారు.

పంట పొలాల్లో ఎక్కువనీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు శైల, రామకృష్ణ, రైతులు ఉన్నారు.

ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు

- తొలిరోజు 368 మంది గైర్హాజరు

కల్వకుర్తి ప్రభుత్వ కళాశాల వద్ద వేచి ఉన్న విద్యార్థులు

నాగర్‌కర్నూల్, మార్చి 5: జిల్లాలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు బుధవారం ప్రథమ సంవత్సరం పరీక్షకు 6817మందికిగాను 6449 హాజరు కాగా, 368మంది గైర్హాజరైనట్లు నిర్వాహకులు వెల్లడించారు. 5172మందికిగాను 4924 మంది హాజరు కాగా 248మంది గైర్హాజరయ్యారని, 1645మంది ఒకేషనల్‌కుగాను 1525మంది హాజరు కాగా 120మంది గైర్హాజరైనట్లు తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 33 పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా చర్యలు తీసుకున్నట్లు జిల్లా నోడల్ అధికారి వెంకటరమణ పేర్కొన్నారు. బుధవారం పలు పరీక్షా కేంద్రాలను డీఐఈవో తనిఖీ చేశారు.

కోడేరులో..

కోడేరు, మార్చి 5: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఇంటర్ పరీక్షలకు మొత్తం 324మందికిగాను 308 మంది పరీక్షకు హాజరు కాగా 16 మంది గైర్హాజరైనట్లు ప్రిన్సిపాల్ పద్మావతమ్మ తెలిపారు.

కల్వకుర్తి లో..

కల్వకుర్తి రూరల్, మార్చి 5: పట్టణంలో ఏడు కేంద్రాలు ప్రభుత్వ జూనియర్‌కళాశాల, వైఆర్ఎం కళాశాల, న్యూ ఎరా కళాశాల, కృష్ణవేణి జూనియర్ కళాశాల, గిరిజన గురుకుల కళాశాల, ఎంజేపీ కళాశాల, ఎంజేపీ (ఊర్కొండ) కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు పరీక్షకు 1672 మందికిగాను 1612 హాజరుకాగా 60మంది గైర్హాజరైనట్లు ఎగ్జామ్ చీఫ్, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ రాంరెడ్డిరెడ్డి పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

పరీక్షా కేంద్రం వద్ద డీఐఈవో వెంకటరమణ

అచ్చంపేటలో..

అచ్చంపేటటౌన్, మార్చి 5: పట్టణంలో నిర్వహిస్తున్న ఐదు పరీక్షా కేంద్రాల్లో బుధవారం ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలు సజావుగా సాగాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన పరీక్షకు వంద మందికిగాను 12మంది గైర్హాజరు కాగా 88మంది హాజరయ్యారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 116మందికిగాను 14మంది గైర్హాజరు కాగా 102 మంది హాజరయ్యారు. ప్రగతి జూనియర్ కళాశాలలో 367 మందికి గాను ముగ్గురు విద్యార్థులు గైర్హాజరు కాగా 335మందికి హాజరయ్యారు. త్రివేణి జూనియర్ కళాశాలలో 132మందికిగాను 8మందికిగాను గైర్హాజరు కాగా 124మందికి హాజరయ్యారు. చైతన్య జూనియర్ కళాశాలలో 128మందికిగాను ఐదుమంది గైర్హాజరు కాగా 123మంది విద్యార్థులు హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్‌లు వెంకటయ్య, సుదర్శన్ తెలిపారు.

వెల్దండలో..

వెల్దండ, మార్చి 5: ఇంటర్ మొదటి సంవత్సర బుధవారం పరీక్షలు ప్రశాంతగా కొనసాగాయి. మోడల్ కళాశాల పరీక్ష కేంద్రంలో 168 మందికిగాను 162మంది హాజరు కాగా ఆరుగురు గైర్హాజరయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 163మందికి 160 మంది హాజరు కాగా ముగ్గురు గైర్హాజరైనట్లు పరీక్షల సూపరింటెండెంట్లు శ్రీధర్, గోపాల్ రావు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటన చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉచిత కుట్టు మిషన్ శిక్షణ

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి5: మహిళా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వనున్నట్లు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కే.రాజేశ్వరి తెలిపారు. ఆసక్తి ఉన్న 18నుంచి 35సంవత్సరాల మధ్యగల మహిళా అభ్యర్థులకు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. దరఖాస్తులను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని రూం నెంబర్ 6లో సమర్పించాలన్నారు.

దరఖాస్తుతోపాటు ఆధార్‌కార్డు, పుట్టిన తేదీ ధృవపత్రాల జిరాక్స్‌లను, ఈ నెల13లోగా సమర్పించాలన్నారు. వివరాలకు 95530 56594, 6305258868 నెంబర్లను సంప్రదించాలన్నారు.

ఆపార్ ఐడీ చేసుకోవాలి

పెద్దకొత్తపల్లి, మార్చి 5: ప్రతి విద్యార్థి ఆపార్ ఐడీ నమోదు చేసుకోవాలని ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎంఈవో కార్యాలయంలో ఆధార్ సవరణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అవసరం ఉన్న విద్యార్థులు ఆధార్ సవరణను త్వరగా చేసుకోని ఆపార్ ఐడీని నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.

హెచ్ఎంపై పోక్సో కేసు సరికాదు..

బల్మూరు, మార్చి5: మండలంలోని చెంచుగూడెం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల హెచ్ఎం తిరుపతయ్యపై పోక్సో కేసునమోదు చేయడం సరికాదని చెంచు గిరిజన నాయకులు సునీల్, శ్రీకాంత్, రాజు, శివ బుధవారం తెలిపారు. ఆశ్రమ పాఠశాలలో కొందరు కుట్రపన్ని హెచ్ఎంపై కేసునమోదు చేయించారని, ఆశ్రమ పాఠశాలలో ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులను గర్తించి చర్యలు తీసుకోవాలన్నారు.

భూమిలేని పేదలకు రూ. 12వేలు ఇవ్వాలి

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 5: భూమి లేని వ్యవసాయ కూలీలకు గ్రామసభల ద్వారా ఎంపిక చేసి ఒకేసారి రూ. 12వేలు ఇవ్వాలని సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సుభాశ్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని అవురాసిపల్లి, బొందలపల్లి గ్రామాల్లో ఉపాధి పనులను పరిశీలించి ఉపాధి కూలీలతో మాట్లాడారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలన్నారు. రెండురోజులు పనికల్పిస్తూ రోజుకు ఆరువందలు కూలి ఇవ్వాలని కోరారు. పని ప్రదేశాల్లో కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో తిరుపతయ్య, మైసూర్, నాగమ్మ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

డ్యూ బాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నల్లమల వాసీ

బాబునాయక్

అచ్చంపేటరూరల్, మార్చి 5: డ్యూ బాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండలంలోని దేవుల తండాకు చెందిన సభావత్ బాబునాయక్ ఎన్నికైనట్లు ఇండియా డ్యూ బాల్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఫిరోజ్ ఖాన్ బుధవారం ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో డ్యూబాల్ క్రీడాకారులను తయారు చేసి రాణించేలా కృషి చేస్తానని బాబునాయక్ పేర్కొన్నారు.

పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ అమరేందర్

నాగర్‌కర్నూల్, మార్చి 5: పదోతరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని, అందుకు పూర్తి బాధ్యత చీఫ్ సూపరింటిండెంట్లదేనని అదనపు కలెక్టర్ అమరేందర్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో విద్యాశాఖాధ్వర్యంలో చీఫ్ సూపరింటిండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారుల సమావేశానికి డీఈవో రమేశ్‌కుమార్‌తో కలిసి సమీక్ష ఇర్వహించారు. ఈ నెల 21నుంచి ఏప్రిల్ 4వ వరకు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం12:30గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష హాల్‌లోకి విద్యార్థులను నిశిత పరిశీలనచేసి పంపించాలని చెప్పారు. పరీక్ష హాల్‌లోకి సెల్‌ఫోన్లను, ఎలక్ట్రానిక్ గూడ్స్, గడియారాలు, అనుమతించొద్దన్నారు. బయటి వ్యక్తులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించొద్దని, పరీక్షా ప్రశ్నాపత్రాలను పోలీస్‌స్టేషన్ నుంచి సరఫరా చేయడం జరుగుతుందని, కేంద్రాల్లో సూపరింటెండెంట్ గదిలో ఏర్పాటుచేసిన సీసీ టీవీ ముందు ప్రశ్నాపత్రాలను నిర్ణీత సమయంలోనే ఓపెన్ చేయాలని తెలిపారు. పరీక్షల విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని పేర్కొన్నారు.

కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి..

పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అన్నిరకాల మౌలిక వసతులు కల్పించాలన్నారు. కేంద్రాల్లో గాలి, వెలుతురు ఉండేలా చూసుకోవాలని, గత సంవత్సరంలో పదోతరగతి ఉత్తీర్ణత శాతంలో జిల్లా 21వ స్థానంలో ఉందని, ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో 10వ స్థానంలోపే వచ్చేలా కృషి చేయాలని సూచించారు. డీఈవో మాట్లాడుతూ.. పది పరీక్షల నిర్వహణలో చీఫ్ సూపరింటిండెంట్లు పూర్తి బాధ్యత వహించాలని, ఉదాసీనతకు వీల్లేదన్నారు. పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మార్చి 21 నుంచి ప్రారంభం కానున్న పదోతరగతి వార్షిక పరీక్షల నిర్వహణలో చీఫ్ సూపరింటిండెంట్లు ఎలాంటి అలసత్వం కానీ, ఉదాసీనతకు తావు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 10 వేల 598మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, వారందరూ ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పరీక్షల నిర్వణాధికారి రాజశేఖర్‌రావు, నోడల్ అధికారి కుర్మయ్య, సెక్టోరియల్ అధికారులు షర్ఫొద్దీన్, వెంకటయ్య పాల్గొన్నారు.

పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

జటప్రోల్‌లో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఈశ్వర్

పెంట్లవెల్లి, మార్చి5: మండలంలోని జటప్రోల్‌లో నిరుపేదలకు ప్రభుత్వమే ఇండ్ల స్థలాలు పంపిణీ చేసి, రూ.10లక్షలతో ఇంటిని నిర్మించి ఇవ్వాలని జిల్లా సీపీఎం నాయకుడు ఈశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సీపీఎం మండల నాయకులతో కలిసి జటప్రోల్‌లో ప్రజా సమస్యలపై సర్వే చేసి మాట్లాడారు.. జటప్రోల్‌లో ఎడువందలమందికి ఇండ్లు లేవని గ్రామ సమీపంలోని సర్వే నెంబర్117లో ఉన్న ప్రభుత్వ భూమిలో స్థలాలు లేని ప్రతి నిరుపేదలకు పంపిణీ చేయాలన్నారు. అదేవిధంగా పెంట్లవెల్లిలోని ఆయా గ్రామాల్లో ఉన్న ప్ర భుత్వ స్థలంలో అర్హులందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలకు పట్టాలను పంపిణీచేసి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు హన్మంతు, గోపాల్, మలేశ్, ఎల్లగౌడ్, శ్రీనివాసులు ఉన్నారు.

ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

మాట్లాడుతున్న ఎంపీడీవో ఇసాక్‌హుస్సేన్

చారకొండ, మార్చి 5: ఉపాధిహామీ పథకంలో భాగంగా గ్రామాల్లో చేపడుతున్న పనులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఇసాక్‌హుస్సేన్ అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందికి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధిహామీ పనులు ప్రారంభించి, పనులకు కూలీలు అధికంగా వచ్చే విధంగా అవగాహన కల్పించాలన్నారు. హరితహారంలో నాటిన మొక్కలు ఎండిపోకుండా సంరక్షణకు చర్యలు తీసుకొని, నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్, ఏపీవో లక్ష్మయ్య, ఈసీ రవినాయక్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, **BEGUM ARIFA MIRZA** W/o **Mirza Hussain Baig** R/o H-No : 6-4-4, Momin Street,Gadwal Town and Dist : Jogulamba Gadwal (TG) , hereby declare that I have changed my name in my husbands Army Records (in family details column) from **BEGUM ARIFA MIRZA** (Old Name) to **AREEFA NAHID**(new name) as per my Education certificates/Aadhar Card..
NT-MBNR

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

యువకుడు ఆత్మహత్య

పెద్దకొత్తపల్లి, మార్చి 5: మండలంలోని మారేడుమాన్ దిన్నెకు చెందిన మైబు నాయక్ (23) బుధవారం సాయంత్రం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మారెడుమాన్‌దిన్నెకు చెందిన మైబునాయక్ కొల్లాపూర్ మండలం ముక్కిడిగుండం గ్రామానికి చెందిన అమ్మాయితో సంవత్సరన్నర క్రితం వివాహమైంది. బ్రతుకుదెరువు కోసం ఆరునెలల క్రితం భార్యతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లారు. మంగళవారం స్వగ్రామానికి వచ్చిన మైబు నాయక్ బుధవారం పొలం వద్ద పురుగుల మందుతాగి ఉండటంతో చుట్టూ పక్కల వారు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో చికిత్స నిమిత్తం దవాఖానకు తీసుకొచ్చేలోపు మృతిచెందినట్లు తెలిపారు. మృతి గల కారణాలు ఇంకా తెలియలేదు. మృతుడి కుటుంబాన్ని మాజీ జెడ్పీటీసీ హన్మంతు నాయక్ పరామర్శించారు.

జూపల్లి మాజీ సర్పంచ్ మృతి

చారకొండ, మార్చి 5: మండలంలోని జూపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రంగినేని వాసుదేవ్‌రావు అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్సపొందుతూ బుధవారం మృతి చెందారు. వాసుదేవ్‌రావు గతంలో 15ఏళ్లుగా సర్పంచ్‌గా ఉండి సేవలు అందించారని గ్రామస్తులు కొనియాడారు. ఆయన మృతిపై పలువురు నాయకులు, గ్రామస్తులు సంతాపం తెలిపారు.

గడ్డివాము దగ్ధం

పెద్దకొత్తపల్లి, మార్చి 5: మండలంలోని బుధవారం రాత్రి రైతు పాపయ్యకు చెందిన గడ్డివాముకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో పూర్తిగా కాలిపోయింది. ఐదు ట్రాక్టర్లతో బుడ్డల పొట్టు తీసుకొచ్చి పశువుల మేత కోసం వాము పెట్టుకున్నట్లు రైతు తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో పూర్తిగా కాలిపోయి రూ. రెండు లక్షల వరకు నష్టం జరిగినట్లు బాధితుడు వాపోయారు.

కారు, బైకు ఢీకొని ఒకరికి గాయాలు

వెల్దండ, మార్చి 5: కారు, బైకు ఢీకొని ఓ మైనర్ బాలుడికి గాయాలైన సంఘటన మండలంలోని పెద్దాపూర్ వద్ద చోటుచేసుకున్నది. ఆమనగల్లు మండలం చంద్రయానిపల్లి తండాకు చెందిన మైనర్ బాలుడు హైదరాబాద్ వైపు నుంచి కల్వకుర్తి వైపు వెళ్తూ పెద్దాపూర్ సమీపంలో జాతీయ రహదారిపై ఎదురుగా వస్తున్న స్కూటిని ఢీ కొట్టి వేగంగా వస్తున్న మరోకారుకు ఎదురు వెళ్లగా ఢీ కొట్టుకోవడంతో బైక్‌పై వెళ్తున్న బాలుడికి స్వల్ప గాయాలయ్యాయి. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సాయినగర్‌లో దొంగల హల్‌చల్

అచ్చంపేటటౌన్, మార్చి 5: దొంగలు పడి బంగారు, వెండి నగదును అపహరించిన సంఘటన పట్టణంలోని సాయినగర్‌లో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. సాయినగర్‌లో నివాసముంటున్న వారుగంటి అలివేల మార్చి 1న దవాఖానలో చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు వెళ్లి తిరిగి బుధవారం 5న అచ్చంపేటలోని తన సొంతఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తాళం పగులగొట్టి ఉన్నదని, ఇంటిలోపల దాచి ఉన్న మూడుతులాల బంగారం, 20తులాల వెండి, 10వేలు నగదు అపహరణకు గురైందని తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బీరువా పగులగొట్టి వస్తువులను అపహరించిన దృశ్యం

నిత్యావసర సరుకులు అందిస్తున్న కట్టా శ్రీనివాసులు

నిత్యావసర సరుకుల పంపిణీ

కొల్లాపూర్, మార్చి 5: పట్టణంలోని నిరుపేద ముస్లిం కుటుంబానికి బీఆర్ఎస్ మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా శ్రీనివాసులు బుధవారం 25కేజీల బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎండీ హుస్సేన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. రంజాన్ మాసంలో ఆ కుటుంబ సభ్యులను ఓదార్చి మానవత్వాన్ని చాటుకున్నారు.

ఎన్‌వోసీని రద్దు చేయాలి

తాసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

బల్మూరు, మార్చి 5: మండలంలోని మైలారంలో కొనసాగుతున్న మైనింగ్ పనులకు సంబంధించిన ఎన్‌వోసీని వెంటనే రద్దు చేయాలని కోరుతూ.. మైనింగ్ పోరాట సమితి అధ్యక్షుడు వెంకటేశ్వర్లు బుధవారం తాసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. మైనింగ్ పనులను వెంటనే నిలిపి వేసే విధంగా ఉన్నతాధికారులకు నివేదికలను పంపాలన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు అనిల్ యాదవ్, దేవస్వామి, శ్రీనివాసులు, రమేశ్‌గౌడ్, దశరథం, భాగన్‌వాన్‌రెడ్డి, పర్వతాలు, తదితరులు ఉన్నారు.

డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలి

కొల్లాపూర్ రూరల్, మార్చి 5: పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం సమీపంలోని 17వ వార్డులో మురుగు కాల్వలు నిర్మాణం చేపట్టాలని సీపీఎం నాయకులు మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి శివవర్మ, కమిటీ సభ్యులు ఎండీ సలీం మాట్లాడారు.. పాలకులు, మున్సిపాలిటీ అధికారులు స్పందించి మురుగు కాల్వల నిర్మాణం చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బత్తిని రాజు, సాయికుమార్, రాముడు పాల్గొన్నారు.

కార్పొరేషన్ లోన్లు ప్రభుత్వ గైడ్‌లైన్స్ ప్రకారం ఇవ్వాలి

జిల్లా సంక్షేమ అధికారిణి రాజేశ్వరికి వినతి పత్రం అందజేస్తున్న దివ్యాంగ కమిటీ సభ్యులు

అచ్చంపేటటౌన్, మార్చి 5: దివ్యాంగుల కార్పొరేషన్ లోన్లు ప్రభుత్వ గైడెన్స్ ప్రకారం ఇవ్వాలని దివ్యాంగుల హక్కుల చట్టం జిల్లా కమిటీ సభ్యుడు రాజశేఖర్ నాయక్ బుధవారం జిల్లా డీడబ్ల్యూవో రాజేశ్వరిని కలిసి వినతి